

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

పరిగి ప్రజలు ఎటువైపో..?

- ప్రతీ ఎన్నికల్లో విభిన్న తీర్పు
- ప్రధాన పార్టీలను అక్కున చేర్చుకున్న ప్రజలు
- ఇప్పటి వరకు 15సార్లు ఎన్నికలు
- మొత్తం 2లక్షల 52వేల 379 మంది ఓటర్లు



ఉమ్మడి జిల్లాలో పరిగి నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడి ప్రజలు ప్రతీ ఎన్నికల్లో విభిన్న తీర్పు ఇస్తుంటారు. అన్నీ ప్రధాన పార్టీలకు ఇక్కడి ప్రజలు అవకాశం కల్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ హవా కొనసాగితే.. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ విజయ ఢంకా మోగించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ఉత్కంఠ పోరు నెలకొంది. ఇరు పార్టీల అభ్యర్థులు నువ్వా-నేనా అన్నట్టు పోటీ పడుతున్నారు. అయితే ఈ నెల 30 జరిగే ఎన్నికల్లో పరిగి ప్రజలు ఎవరికి వైపు నిలుస్తారో వేచి చూడాలి.

నవతెలంగాణ-పరిగి









2లో...

తెలంగాణలో ప్రతి పక్షాలకు స్థానం లేదు

- కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి అవసరం
- అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి
- మహేశ్వరంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం
- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మహేశ్వరం

తెలంగాణలో ప్రతి పక్షాలకు స్థానం లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మన్సన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నుంచి దాదాపు వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్యాద రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలతో తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేకుండా పో యిందని ఆమె ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్‌తోనే సబ్బండ వర్గాల ప్రజలు సంతో షంగా ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ లబ్ధి చేకూరుతున్నాయని అన్నారు. తెలం గాణ ప్రజలకు సీఎం కేసీఆర్ నాయ కత్వమే శ్రీరామరక్ష అని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. మహేశ్వరం నియోజక వర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తపరిచారు. నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలిన పనులన్నీ పూర్తి చేసి మరింత అభివృద్ధి పరుస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాన్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మల్లారెడ్డి యు వకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిగతా 2లో...

పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్లు, ఎస్పీ, కమిషనర్లతో వీసీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియనిర్వహణకు అన్నివిధాలుగా సన్నద్ధమవుతూ అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఈఓ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ నాటితో ముగియనున్నందున పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎంలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే మొదటి ర్యాండమైజెషన్ ద్వారా ఈవీఎంలను శాసనసభ నియోజకవర్గ కేంద్రాలకు తరలించినట్టు తెలిపారు. ఈ నెల 18న సెకండ్ ర్యాండమైజెషన్ నిర్వహించాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన మీదట అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అదే విధంగా బ్యాలెట్ పత్రాల ముద్రణలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని హితవు పలికారు. అభ్యర్థులు ఎక్కువగా ఉన్నచోట, వారి సంఖ్యకు అనుగుణంగా ఈవీఎంలను వినియోగించాలని సీఈఓ సూచించారు. వెబ్ క్యాస్టింగ్ కోసం ఎంపిక చేసిన వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. తనిఖీల సందర్భంగా నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసే సమయంలో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని,

మిగతా 2లో...

చేవెళ్లలో రెబల్‌గా పోటీ చేస్తా

- అధిష్టానం నా సేవలను గుర్తించలేదు
- అనుచరుల సూచన మేరకు పోటీ
- ప్రజలు నా వైపే ఉన్నారు..
- కాంగ్రెస్ నేత సున్నపు వసంతం
- విలేకరుల సమావేశంలో స్పష్టం
- నేడు నామినేషన్ దాఖలు

భారీగా హాజరుకావాలని కార్యకర్తలు, అభిమానులకు పిలుపు

8లో...



అసమ్మతి వీడి.. 'హస్తం' కలిపి..



- కలిసి వస్తున్న అసమ్మతి వాదులు
- ప్రచార పర్వంలోకి దూకుతున్న కాంగ్రెస్ శ్రేణులు
- చక్రం తిప్పుతున్న మల్ రెడ్డి రాంరెడ్డి
- తాజాగా మీడియా ముందుకు మర్రి నిరంజన్ రెడ్డి

8లో...

లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక శక్తులను గెలిపించాలి

- కుల, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌రాములు

5లో...

పరిగి ప్రజలు ఎటువైపో..!

సంవత్సరం	విజేత	పార్టీ	పోలైన ఓట్లు	ఓడిన అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు
1952	షాజహాన్ బేగం	కాంగ్రెస్	ఏకగ్రీవం	–	–	–
1957	జగన్‌మోహన్‌రెడ్డి	స్వతంత్ర	10,676	వెంకటస్వామి	కాంగ్రెస్	6,167
1962	ఎంఆర్‌రెడ్డి	కాంగ్రెస్	16,494	సుదర్శన్	స్వతంత్ర	9,520
1967	రాంరెడ్డి	స్వతంత్ర	21,087	అహ్మద్‌షరీఫ్	కాంగ్రెస్	20,237
1972	రాంరెడ్డి	కాంగ్రెస్	31,007	రాందేవ్‌రెడ్డి	స్వతంత్ర	18,278
1978	అహ్మద్‌షరీఫ్	ఇందిరా కాంగ్రెస్	32,488	రాంరెడ్డి	స్వతంత్ర	23,915
1983	అహ్మద్‌షరీఫ్	కాంగ్రెస్	25,751	హరీశ్వర్‌రెడ్డి	స్వతంత్ర	25,666
1985	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	53,920	అహ్మద్‌షరీఫ్	కాంగ్రెస్	21,408
1989	రాంరెడ్డి	కాంగ్రెస్	52,433	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	48,179
1994	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	67,433	రాంరెడ్డి	కాంగ్రెస్	62,918
1999	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	60,360	రాంరెడ్డి	కాంగ్రెస్	51,161
2004	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	59,099	రాంరెడ్డి	కాంగ్రెస్	52,161
2009	హరీశ్వర్‌రెడ్డి	టీడీపీ	53,099	రామ్మోహన్‌రెడ్డి	స్వతంత్ర	38,655
2014	రామ్మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	68,098	హరీశ్వర్‌రెడ్డి	బీఆర్ఎస్	62,935
2018	మహేశ్‌రెడ్డి	టీఆర్ఎస్	82,941	రామ్మోహన్‌రెడ్డి	కాంగ్రెస్	68,541

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ లో పరిగి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. 1952లో ఏర్పడిన పరిగి అసెంబ్లీ స్థానానికి ఇప్పటివరకు 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇందులో 14 సార్లు ఎన్నికలు జరగగా, ఒకసారి ఏకగ్రీవం అయింది. పరిగి రాజకీయాలు ఎంతో విలక్షణమైనవి. పరిగి ఓటర్లు తమకు నచ్చిన రాజకీయ పార్టీని హక్కున చేర్చుకొని ఆదరించారు. మొదటి సారిగా షాజహాన్ బేగం కాంగ్రెస్ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడు సార్లు హస్తం సత్తా చాటగా, ఐదు సార్లు టీడీపీ తన హవా కొనసాగించింది. రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థులు, ఒకసారి బీఆర్ఎస్ గెలిచాయి. ప్రస్తుతం పరిగి నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. పరిగి, దోమ, పూడూర్, కుల్కచర్ల, చౌడాపూర్, గండి డ్, మహ్మదాబాద్ మండలాల పరిధిలో 2లక్షల 52వేల379 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు లక్ష 27వేల 835, మహిళలు లక్ష 24 వేల 537 మంది, ఇతరులు 7 మంది ఉన్నారు.

కాంగ్రెస్, టీడీపీదే హవా

1952లో ఏర్పడిన పరిగి నియోజకవర్గంలో 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీలే తమ హవా కొనసాగించాయి. 1952, 62, 72,78, 83, 89, 2014 ఎన్నికల్లో ఏడుసార్లు కాంగ్రెస్ విజయ ఢంకా మోగించింది.1985, 94, 99, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. 1957, 1967 సమయంలో స్వతంత్ర అభ్యర్థులు, 2014లో బీఆర్ఎస్ జోరు కొనసాగింది.

పరిగిని ఏలిన శాసనసభ్యులు

1967, 72, 89లలో కంతం రామ్‌రెడ్డి మూడుసార్లు విజయం సాధించారు. ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, రెండుసార్లు కాంగ్రెస్ తరపున విజయం సాధించారు. పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్, రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేశారు. 1985, 94, 99, 2004, 2009 వరకు టీడీపీ తరపున కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ఐదుసార్లు విజయం సాధించారు. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా, టీడీపీ డైరెక్టర్‌గా, ఎస్ఎఫ్సి చైర్మన్‌గా పనిచేశారు. 1978, 83 అహ్మద్ షరీఫ్ కాంగ్రెస్ నుంచి గెలుపొంది రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. షాజహాన్ బేగం, జగన్మోహన్‌రెడ్డి, ఎం.రాందేవ్‌రెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, కొప్పుల మహేష్‌రెడ్డి ఒక్కొక్కసారి ఎన్నికయ్యారు.

పరిగి నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్, టీడీపీకి గట్టి పట్టు ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సమయంలో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లడంతో టీడీపీ ప్రభావం తగ్గింది. 2014 ఎన్నికల్లో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి టీ.రామ్మోహన్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అనారోగ్య సమస్యల కారణంగా 2018 ఎన్నికల్లో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి తనయుడు కొప్పుల మహేష్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి రామ్మోహన్‌రెడ్డిని ఓడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ నుంచి రామ్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కొప్పుల మహేష్‌రెడ్డి బరిలో ఉన్నారు. దీంతో రెండు పార్టీల మధ్య నువ్వా-నేనా అన్నట్లుగా కొనసాగుతోంది. బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు సైతం ఈ పోటీలో పాల్గొంటున్నాయి.

ఒక్కసారి బోని కొట్టని బీజేపీ

1952 నుంచి 2018 వరకు 15 సార్లు ఎన్నికలు జరగగా కాంగ్రెస్, టీడీపీ బీఆర్ఎస్, స్వతంత్రులు తప్ప ఒక్కసారి కూడా బీజేపీ గెలవలేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రహ్లాద్ రావు బీజేపీ నుంచి పోటీ చేశారు. కానీ ఈసారి ఆ పార్టీ నుంచి బూనేటి కిరణ్‌కు అవకాశం కల్పించారు. ఏదిఏమైనా వినూత్న తీర్పు ఇస్తున్న పరిగి ప్రజలు ఈసారి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాలి.

పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సువిధ యాప్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ నిబంధనలకు లోబడి ఉన్న వాటికి నిర్ణీత గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని, అనుమతుల జారీలో జాప్యం చేయరాదని సూచించారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. 1950 టోల్ ఫ్రీ, సి.విజిల్, కంట్రోల్ రూమ్‌ల ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఫారం-6 , ఫారం-8ల బదలాయింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూసు కోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ భారతి హోలీకేరీ, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, శంషాబాద్ డిసిపి నారాయణ రావు, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రతి పక్షాలకు స్థానం లేదు

(మొదటి పేజీ తరువాయి)

- జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో...

మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి అన్నారు. మంగళవా రం సిరిగిరిపురం గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోజు రోజుకూ మహేశ్వరంలో బీఆర్ఎస్ ప్రభంజనం చేస్తుంటే బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అనిపిస్తుందని అన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు సభిక్షంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రా జునాయక్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు దయాల శ్రీను, ఏకుల రాములు, కరుణాకర్, బండ నర్సింహ్మా, మాదారం ఆంజనేయులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్
- బీఆర్ఎస్‌లోకి మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం చిత్తశుద్ధిగా పనిచేసిన ఒకే ఒక సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తను ప్రజల మనిషినని కేవలం సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. వరుసగా మూడుసార్లు తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలు నాలుగో సారి కూడా భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.



రాజేంద్రనగర్ డివిజన్‌లో..

రాజేంద్రనగర్ చౌరస్తాలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి, కార్యదర్శి పలుగు చెరువు మహేష్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మాణిక్యమ్మ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. పార్టీ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌ను నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన, రాపోలు సత్తయ్య, సూర్యం, యాదమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



'కాంగ్రెస్‌ను గెలిపిద్దాం'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కాంగ్రెస్‌ను గెలిపిద్దామని ఆ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజ కవర్గ నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ




సంఘం అధ్యక్షులు రవికుమార్ నాయి, సాయన్న, ముత్యాల రవీందర్, భాస్కర్, జనార్ధన్, బాలరాజ్, భిక్షపతి, వెంకటేష్, సాయిబాబా, మహేందర్, జగదీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు తీసుకోవాలి

- ఫిర్యాదులను రికార్డ్‌లో నమోదు చేయాలి
- అధికారులకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతీ హోలీకేరీ

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కొరకై రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకాలన్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 040-23238545 కు ఫిర్యాదు చేయవచ్చు అని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని కలెక్టర్ కోరారు.



ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను గెలిపించాలి

● చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని పామేన గ్రామంలో అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పక్కన ఉన్న షాపులలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యాశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపీటీసీలు రవీందర్, నరేందర్ చారి, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా పామేన భీమ్ భరత్‌కు బీఫాం





నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ అభ్యర్థిగా భీంభరత్‌కు మంగళవారం కాంగ్రెస్ అధిష్టానం బీఫాం అందజేశారు. రెండు రోజులుగా కాంగ్రెస్ అభ్యర్థిని మారుస్తున్నారని పలు టీవీ ఛానల్ సామాజిక మధ్యమాలో చెక్కర్లు కొట్టాయి. కానీ అభ్యర్థి బీంభరత్ మాత్రం పట్టు విడవని విక్రమార్కుడిలా తన అనుచరులు, అభిమానులతో కలిసి అధిష్టానని ఒప్పించి మెప్పించుకున్నారు. కొంతమంది అడ్డు కాలువేసినా ఆయన వారిని చూసుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు. తన ఓట్లతోనే ప్రత్యర్థిని చిత్తు చేస్తానని అందుకే టికెట్ దక్కించుకున్నానని వెల్లడించారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశాడు. రెండు రోజులుగా తన కోసం పనిచేస్తూ, నాతోనే ఉంటున్న నాయకులకు, కార్యకర్తలకు భీంభరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వై.ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మైబూబ్ హుస్సేన్, ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, శంకర్‌పల్లి, మొయినాబాద్, చేవెళ్ల షాబాద్, నవపేట్, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు : సర్పంచ్





నవతెలంగాణ-చేవెళ్ల

సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పీఏ సీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో అనంతరం మండల పరిధిలోని కేసారం గ్రామంలో తిరుగుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పార్టీ అభ్యర్థి పామేన భీంభారత్‌ను గెలిపిస్తే, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదనీ, ఏ ఊరుకు వెళ్లినా రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఓటర్లు అందరూ కాంగ్రెస్ చేయ్యి గుర్తుకు ఓటేసి భీంభరత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, కేసారం గ్రామ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పెంటారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మండల మహిళ ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో 6 నామినేషన్లు దాఖలు

●రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్



నవతెలంగాణ-మహేశ్వరం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళ వారం మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలైనట్టు రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త మనోహర్‌రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జి.అమరేందర్, విద్యార్థుల రాజకీయ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగాపి. మల్లేశ్, స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బి.రాంచరణ్, ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా సయ్యద్ అజీమ్ ఉద్దీన్, శివసేన నుంచి జె. మహేశ్ కుమార్‌లు నామినేషన్లను దాఖాలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

మరోసారి కాలె యాదయ్యను గెలిపిస్తే చేవెళ్ల మరింత అభివృద్ధి

● ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కాలె జయమ్మ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మరోసారి యాదయ్యను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య సతీమణి కాలె జయమ్మ అన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్, బుల్కాపూర్, మైనార్టీ కాలనీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డిలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరోసారి సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యేగా కాలే యాదయ్యను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు కావలి గోపాల్, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సింగపురం పిట్టలయ్య, మార్కెట్ కమిట్ చైర్మన్ పాపారావు, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, టంగుటూరి శ్రీనివాస్, రఘునందన్ రెడ్డి, రాజ్ కుమార్ ఉన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని మెనిఫెస్టోలో పెట్టాలి

● ఉపాధ్యయ సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

సీపీఎస్ రద్దుపై మేనిఫెస్టోలో పెట్టాలని ఉపాధ్యాయ సంఘం రాష్ట్రం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎండి తహర్ అలీ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండలంలో మానవవనరుల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ మండల శాఖ అధ్యక్షులు సీహెచ్ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొన్ని, మాట్లాడుతూ ఉపాధ్యాయులు పలు సమస్యలపై చర్చించినట్టు వెల్లడించారు. ఐఆర్, పీఆర్సీని తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికీ ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి కానీ, ఉద్యోగస్తులను దృష్టిలో పెట్టుకుని, రావాల్సిన బకాయిలు ఇస్తామని కొత్త పీఆర్సీ ఇస్తే, తాము ఎలక్షన్‌కు వెళ్లిన రోజులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగస్తుల గురించి ఆలోచించి సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిలర్‌గా జయసింహ రెడ్డి, వనజ రెడ్డి, యాదయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తోల్కట్ట బాలరాజ్, పరిశీ లకులుగా ఫరూక్‌నగర్ అధ్యక్షులు నారాయణ ఉన్నారు. ఉపా ధ్యాయ మండల నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నిక యింది. ఈ సంఘం మండల నూతన కార్యవర్గం మండలా ధ్యక్షులు గౌడిచర్ల, నాగేష్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ెండ్డి, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, అశోక్, హరి, ఏ ఎస్ రాజా, ఆర్థిక కార్యదర్శిగా ఎం.రామకృష్ణ, మహిళాధ్యక్షురాలిగా సధా లక్ష్మి లలిత, ఉపాధ్యక్షులుగా ఝాన్సీ లక్ష్మిబాయ్, కవిత, ప్రణీత, గీతాంజలి, నాగరాణి, నౌషీన్ సుల్తానా, కౌసర్ సుల్తానా, రాజేశ్వరి, సుగుణ, కవిత, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యాయులు మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైపే నియోజకవర్గ ప్రజలు

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-యాచారం

అభివృద్ధికి పట్టం కట్టాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు చూస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని కేసితండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం ఎంతో అభివద్ధిని సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్దిపొందుతున్నాయని వివరించారు. కాంగ్రెస్ పరిపాలనలో 60 ఏండ్ల అభివృద్ధికి వెనక్కి పోయిందని ఆరోపించారు. గులాబీ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలమైందని ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, పీఎసిఎస్ వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT
AT : RAJENDRA NAGAR
I.A. NO. 852 OF 2023
IN
O.S.NO.181 OF 2020

BETWEEN:
G.L.Kedhar Nath
....Petitioner Plaintiff
AND
Ravindranath and 2 others
....Respondents/Defendants

DEFENDANTS No.2 & 3
D2.V.Murali Mohan S/o.V.Dasara tharama Naidua, Aged about 62 years, Occ:Business, R/o.Kavall, Andhra pradesh, Presently R/o. 1-66, Pathuru, Dagadarthi, Nellore, Andhra Pradesh State
D3.Bollampally Ashok Kumar,S/o B.Ramulu Aged about 38 years, Occ:Software Employee, R/o.Flat No.201,Vaishnavi Homes, Gamma konda colony, Maisamma Temple, Hyderguda, Rajendranagar, Ranga Reddy District, Telangana State

COURT NOTICE

Please take notice that the petitioners/plaintiffs have filed step petition I.A.No. 852 of 2023 in O.S.No. 181 of 2020 to direct the respondents /defendants no. 2 & 3 to appear before Hon'ble II Addl junior Civil Judge, at Rajendranagar on **23-11-2023 at 10:30 AM.** The above case posted on 23-11-2023 for your appearance in person or through advocate at 10:30 AM failing which the matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

M/S.A.USHI REDDY
MD.ASHWAKODDIN.
D.SRINIVAS RAO.
ADVOCATES
OFFICE AT 16-2-147/64/7,
Anand nagar colony,
Malakpet, Hyderabad-36

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

అభివృద్ధి ప్రదాతను గెలిపించండి

ఆదిభట్ల మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి



నవతెలంగాణ-ఆదిభట్ల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ పైళ్ళ తిరుమల్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని గంగానగర్ కాలనీలో ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పే కహానీలు నమ్మవద్దన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంచి రెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పల్లె సదానంద్‌గౌడ్‌ప్పా, చంద్రయ్య, దర్శన్, ప్రసాద్, అనిల్, శేఖర్, జానీ, కాశీం, తదితరులున్నారు.

ధర్మ సమాజ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అమరేందర్ నామినేషన్ పత్రాల అందజేత



నవతెలంగాణ-కందుకూరు

ధర్మ సమాజ్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్రపల్లి అమరేందర్ మంగళవారం మహేశ్వరం మండల ఎన్నికల కార్యాలయంలో ధర్మ సమాజ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గాన్ని నేటి వరకు ఉన్నత వర్గాల వారే రాజ్యమేలుతున్నాయన్నారు. నూటికి 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ,ఎస్టీలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారన్నారు. బడుగు, బలహీనవర్గాలు రాజ్యాధికారం రావాలంటే ధర్మసమాజ్ పార్టీ తోనే సాధ్యమైతుందన్నారు. అందుకే ధర్మ సమాజ్ పార్టీ ప్రజల వైపు నిల బడి ధర్మ యుద్ధం చేయడానికి సిద్ధమైందన్నారు. మహేశ్వరం గడ్డ పైన ధర్మ సమాజ్ పార్టీ జెండా ఎగుర వేసేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు టార్చ్ లైట్ గుర్తుకు ఓటేసి, తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఏనుగుల జాషువా, భాస్కర్ వూటు మహేష్, చిన్న అంజయ్య, మహిపాల్, గులివి ప్రభాకర్, ప్రశాంత్, చింతకింది బాలరాజు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



నవతలెంగాణ-మొయినాబాద్

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ భారతి హొళికేరి, రిటర్నింగ్ అధికారి శ్రీ పి.సాయిరాం ఆదేశాల మేరకు మంగళవారం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను చేవెళ్ల నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మొయి నాబాద్ తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్ పరిశీలించారు. హిమాయత్ నగర్, సూరంగల్, శ్రీరామ్ నగర్, వెంకటాపూర్, చాకలిగూడ, కేతిరెడ్డి పల్లి, ఎత్బార్‌పల్లి, నక్కలపల్లి, తోల్కట్ట, అప్పారెడ్డిగూడ, సజ్జన్‌పల్లి, కనక మామిడి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలుగా పాఠశాలల్లో గదుల నిర్వహణ, నెంబరింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, రాంప్స్, టాయి లెట్స్, ఫర్నిచర్ వంటి పనులను పరిశీలించారు. దాదాపుగా పను లన్నీ పూర్తయ్యాయనీ, మరికొన్ని కేంద్రాల్లో పనులు త్వరగా పూర్తి చేయా లని సూపర్‌వైజర్లుకు, బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ చంద్ర మోహన్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, సూపర్‌వైజర్, బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని బండ లేమూర్ గ్రామంలో మడిగే మల్లమ్మ అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ పాతులోతు మంగ శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మృతదేహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఎవ్వరు మృతి చెందినా, వారి కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు సర్పంచ్ తెలిపారు. అంత్యక్రియల్లో ఉపసర్పంచ్ సంతోష సత్యం, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు ముత్యాల ఐలయ్య, వార్డు సభ్యులు జనార్ధన్, జర్పుల రవి, సీనియర్ నాయకులు నాతి చంద్రయ్య, నాయకులు లోంగారి మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు విక్రమ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు జక్కలి వంశీ పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలి

- సీపీఐ(ఎం) నియోజక వర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర సభ్యులు కావలి నర్సింహ



నవతెలంగాణ-మంచాల

అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర సభ్యులు కావలి నర్సింహా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చీదేడ గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కౌన్సిల్ సమావేశంలో వారు పాల్గొన్ని, మీడియా తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ నిరుపేదల బతుకులు మారుతాయనీ, పరిశ్రమలు ఏర్పడి యువతకు ఉద్యోగాలు వస్తాయనీ, సకల జనులు సమ్మె చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే సీఎం కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. అంతేకాకుండా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. పదేండ్లుగా పిట్ట కథలు చెబుతూ కాలం గడిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూముల అన్నింటినీ బడాబాబులకు కట్టబెట్టి అన్యాక్రాంతం చేశారని అన్నారు. దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధుల పేరుతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలనీ చూస్తుందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో, ప్రభుత్వం నుంచి నిధులు తేవడంలో పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఓడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోనీ నీలమ్మ, సీనియర్ నాయకులు జంగిలి కృష్ణ, నర్ల శ్రీశైలం, మంచాల మండల కార్యదర్శి అంబోత రాజు నాయక్, సహాయ కార్యదర్శి ఏర్పుల గాలయ్య, నాయకులు మేకల రామకృష్ణ, బాలయ్య, ముత్యానాయక్ తదితరులు ఉన్నారు.

మహేశ్వరం అభివృద్ధి చెందాలంటే సబితమ్మను గెలిపించాలి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే సబితమ్మను మరొకసారి గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కందుకూర్ మండల దాసర్లపల్లి, దాసర్లపల్లి తండాలో ఇంటింటికీ తిరు గుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో సబితమ్మ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్ళీ గెలిపి స్తాయనీ, ఆమెకు అద్భుతమైన స్పందన ఉందన్నారు. నంతరం బీఆం ఎస్ దాసర్లపల్లి గ్రామ శాఖ కార్యాలయాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో దాసర్లపల్లి గ్రామ సర్పంచ్ పోలేముని బాలమణి అశోక్ ముదిరాజ్, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురసాని రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయ కులు అయినవోలు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజక వర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు గొర్రెంకల రామకృష్ణ, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, జైపాల్, గ్రామ అధ్యక్షుడు నరసింహ పాల్గొన్నారు

చేవెళ్ల గడ్డపై ఎమ్మెల్యేగా భీంభరత్ గెలవడం ఖాయం

- చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల



చేవెళ్ల గడ్డపై ఎమ్మెల్యేగా పామేన భీంభరత్ గెలు పొందడం ఖాయమని చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. ఈ గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్‌ను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

చింతపట్లలో వైద్య శిబిరం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని చింతపట్లలో నిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరానికి హాజరైన సుమారుగా 200 మంది గ్రామస్తులకు డాక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. దాదాపు వైద్య శిబిరం తొమ్మిది గంటలకు మధ్యాహ్నం 12 గంటల వరకు రోగులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు ఆస్పత్రి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు

- ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటేసి, మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి





నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఆరు గ్యారంటీ మేనిఫెస్టోను అమలు చేస్తుందని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాదగొని జంగయ్య గౌడ్, బీజేపీ సీనియర్ నాయ కులు వేదిరే హనుమంత్‌రెడ్డి, యేశమోనీ శేఖర్ యాదవ్‌లు తమ అనుచరులతో కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మునికుంట్ల సంతోష్ కుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలోనే సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని విమర్శించారు. ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఓటర్లు అందరూ హస్తం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు నేనావత్ శ్రీనివాస్ నాయక్, బీజేపీ నాయకులు కాసుల కుమార్ యాదవ్, ఏర్పుల శ్రీనివాస్ చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేదిరే హనుమంతురెడ్డి, ఆరుట్ల మాజీ సర్పంచ్ సుంకరి పాండారి నాథ్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు వాజిద్, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కావలి బుగ్గ రాములు, ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మండల కార్యదర్శ కాస గణేష్, కాంగ్రెస్ ఆరుట్ల గ్రామాధ్యక్షులు రావుల బాషా, నాయకులు ఎన్నుదుల సురేష్ తదితరులున్నారు.

'నా కొడుకును మరోమారు ఆశీర్వదించండి'





నవతెలంగాణ-తాండూరురూరల్

'నా కొడుకును మరోమారు ఆశీర్వదించండి తాండూరును మరింత అభివృద్ధి చేసుకుందాం' అని ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి తల్లి వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండలం గౌతాపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు నూతనోత్సాహంతో కదంతొక్కారు. తాండూరు నియోజికవర్గ ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలని జడ్పీటీసీ ప్రమోదిని, జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సాయిరెడ్డి తెలిపారు. సామాజిక న్యాయం మహిళా సాధికారికత బీఆర్ఎస్‌వల్లే అవుతుందని నియోజికవర్గ మహిళా అధ్యక్షురాలు శకుంతల అన్నారు. కార్యక్రమంలో యువనాయకులు రాజుగౌడ్, గ్రామాధ్యక్షులు దాస్తయ్య, మైనారిటీ నాయకులు రషీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వికారాబాద్

బుధవారం | నవంబర్ 08 2023 | www.navatelangana.com

లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక, శక్తులను గెలిపించాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు ఆర్.వెంకట్‌రాములు

నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

లైకిక, ప్రజాస్వామ్య, సామాజిక, శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు ఆర్. వెంకట్‌రాములు అన్నారు. సీపీఐ(ఎం) వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు సీపీఐ(ఎం) కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్ రాములు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వికారాబాద్ జిల్లా అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. కీలక సమస్యలు పరిష్కరించకుండా పాలకులు దాటవేస్తు న్నారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేదా కేంద్రంలో ప్రజావ్యతిరేక విధానాలను బీజేపీ అవలంబిస్తున్నదన్నారు. ఈ విధానాలను పక్కదారి పట్టించడానికి అనేక విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహించి మత రాజకీయాలు చేస్తున్నదన్నారు. కుల, మతాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను విభజించి పాలిస్తుంది. దేశఐక్యతను దెబ్బతీసే బీజేపీని దాని మిత్రపక్షలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఎన్నికలలో వికారాబాద్ జిల్లాలో వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీజేపీ దాని మిత్ర పక్షలకు ఓట్లు వేయొద్దని బీజేపీ మతోన్మాదాన్ని తరిమికొట్టాలని బీజేపీకి ప్రజలు సహకరించొద్దని విజ్ఞప్తి చేశారు. అందుకని వికారాబాద్ జిల్లాలో లౌకిక, ప్రజాతంత్ర, సామాజిక, పోరాట, శక్తుల అభ్యర్థులను బలపరచాలని సీపీఐ(ఎం) పిలుపు ఇచ్చారు. భవిష్యత్తులో వికారాబాద్ జిల్లాలోని భూ సమస్యలు, ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలు, కార్మికుల, విద్యార్థుల, వ్యవసాయ కార్మికుల, ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించే అభ్యర్థులను బలపరచాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్, మహిపాల్, యం,వెంకటయ్య, రామకృష్ణ, సతీష్, లాలయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు



- పట్నంకు అంతారం గ్రామ యువకుల మద్దతు
- ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండలంలోని అంతారానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంతారం సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరోత్తం రెడ్డి, రవికుమార్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒకరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వెంకట్ రెడ్డి, తమ్మలి వెంకటప్ప, బోడ రవి, కొండా ఆనంద్, నవీన్, చెన్నకేశవ, రఘుపతి, నారాయణ, శివకుమార్, వెంకటప్ప ,బసంత్ రెడ్డి, భగవంతు, సుమన్, హరి, రమేష్, సంజీవ, మోహన్, బసంత్, రఘులు ఉన్నారు

తాండూరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దేముల్

తాండూరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజా ఆశీర్వాదయాత్రలో ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఓమ్లా నాయక్ తండా, జయంరాం తండా, రచ్చకట్ట తండా, తట్టేపల్లి, రాంసింగ్‌తండా, బండమీదిపల్లి, సిద్ధన్న మడుగు తండా తదితర గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాండూర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. తాండూరు గడ్డమీద బీఆర్ఎస్ జెండా ఎగురవేసి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ రాజుగౌడ్, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు వెంకటేష్‌చారి, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ధన్‌సింగ్, తట్టేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలను కాపాడుకుంటాం



- తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

బీఅర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండలం చెంగోల్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ మల్లేశ్వరి శేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు వేణు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీఅర్ఎస్ మానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందిపల్‌లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం





నవతెలంగాణ-కుల్కచర్ల

చౌడాపూర్ మండలం మందిపాల్‌లో బీఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కావాలి చెన్నయ్య అధ్వర్యంలో మహేష్ రెడ్డి గెలుపునకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మహేష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలూ అభివృద్ధి'



నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండలం అంతారంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ.. అన్ని కులాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి టీఆర్ఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గోపాల్‌నాయక్, జిల్లా యువ నాయకుడు కుమ్మరిస్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, కనకం మొగులయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'శివారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ ఖాళీ'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని శివారెడ్డిపల్లి నుండి బీఆర్ఎస్ యువనాయకుడు అర్జున్‌రెడ్డి తన అనుచరులు 100 మందితో కాంగ్రెస్ అభ్యర్థి డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. 30న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి





నవతెలంగాణ-పరిగి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని 1వవార్డ్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణాలను అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం తీసుకొచ్చారని మంత్రి కేటీఆర్ సహకారంతో పరిగి పట్టణ కేంద్రంలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం





- పరిగి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి భార్య ప్రతిమా రెడ్డి

నవతెలంగాణ-దోమ

కేసీఆర్ గ్రామాల అభివృద్ధి సాధ్యమని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి భార్య ప్రతిమా రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊటుపల్లి, తండాలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డికి ఓటు వేయాలని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహేష్ రెడ్డి భార్య ప్రతిమా రెడ్డి కోరారు. పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సిములు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులున్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'



నవతెలంగాణ-పరిగి

బూత్‌లో గెలిస్తేనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుదని తమిళనాడు ఎంపీ, ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు ప్రసాద్ అన్నారు. మంగళవారం పరిగి పట్టణం గ్రీన్ పార్క్ హాల్లో డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పరిగి నియోజకవర్గ అభ్యర్థి టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, బీఎల్‌ఏలతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తమిళనాడు పార్లమెంట్ సభ్యులు, ఏఐసీసీ సెక్రెటరీ విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలకు బూత్ స్థాయిలో ఏ విధంగా సంసిద్ధం కావాలో తెలిపారు. ప్రతి ఒక్కరూ భూత్ స్థాయిలో కష్టపడి పనిచేసి మెజారిటీ తెస్తేనే రామ్మోహన్ రెడ్డి విజయం అవుతుందని తెలిపారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకూ మే లు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ, గ్రామస్థాయి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే



- ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి

నవతెలంగాణ-తాండూరు

పేదలను ఆదుకునే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి భార్య ఆర్తిరెడ్డి గడపగడపకు ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని వార్డు నెంబర్ 3,4లో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్, బీజేపీలు చేసే మోసపూరితమైన మాటల్ని, అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీపానర్సింలు, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వీణ శ్రీనివాస్‌చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభ రాణి, మహిళా అధ్యక్షురాలు సంగీత ఠాగూర్, కౌన్సిలర్ అస్లం, మాజీ కౌన్సిలర్ సిహెచ్ అనురాధ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాసిం, మాజీ ఉర్దూగర్ చైర్మన్ సలీం, ప్రచార కార్యదర్శి సాగర్‌గౌడ్, వార్డు ఇన్‌చార్జ్ అక్రమ్, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ టైలర్, వార్డు మహిళలు తదితరులున్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పట్లూరులో కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌కు మంగళవారం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, ఎంపీటీసీ మోరంగపల్లి స్వప్న, సురేష్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు





- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాలంటే మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మహేష్రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాలేకృష్ణయ్య గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బ్యాంగి శ్రీశైలం, మాజీ అధ్యక్షులు సత్తయ్యగౌడ్, కాంగారి ఆంజనేయుల, ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ల వెంకటయ్య, వెంకట్ రాములు లొడ్డ నరసింహ, చందర్, జంగం సిద్దయ్య, హబీబ్, గోపాల్, సత్తయ్య లక్ష్మయ్య, సత్తయ్య, జానీ, ఎన్ మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నాగని బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

చాపలగూడెం కుస్మ సముద్రం గ్రామాల్లో

మండల పరిధిలోని చాపలగూడెంలో సర్పంచ్ గండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కుస్మ సముద్రం గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

తాండూరులో స్వతంత్ర అభ్యర్థులు రెండు నామినేషన్లు దాఖలు

- ఇప్పటివరకు 8 నామినేషన్లు దాఖలు
- ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు





నవతెలంగాణ-తాండూరు

తాండూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం తాండూరులో స్వతంత్ర అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించినట్లు తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జై సింగ్, రాథోడ్ ఆనంద్ నాయక్‌లు అనే ఇద్దరు నామినేష్లు వేసినట్లు తెలిపారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన నామినేషన్‌లో ఇప్పటి వరకు మొత్తం 8 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. కాంగ్రెస్ నుంచి మనోహర్‌రెడ్డి, బీఎస్పీ నుంచి బోయిని చంద్రశేఖర్, డీఎస్పీ నుంచి గౌరి శ్రీశైలం, స్వతంత్రులుగా మహమ్మద్ రిజ్వాన్, శ్రీ గోపాల్, బీ.రాములు, జైసింగ్, రాథోడ్ ఆనంద్‌లు నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ జరిగితేనే సామాజిక న్యాయం

- 11న చలో హైదరాబాద్
- మాదిగల ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి
- వాల్‌పోస్టర్లను విడుదల
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్



నవతెలంగాణ-పెద్దేముల్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరుగుతేనే సామాజిక న్యాయం జరుగుతుందని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మాదిగ దండోరా 11న, హైదరాబాదులో నిర్వహించే, కులాల విశ్వరూప మహాసభ వాల్‌పోస్టర్లను వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మల్లికార్జున విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... ఏబీసీడీ వర్గీకరణ బిల్లును శీతాకాలం పార్లమెంటు సమావేశంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలకు అతీతంగా లక్షలాదిగా మాదిగ జాతి తరలివచ్చి, చలో హైదరాబాద్‌లో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి హరుసుధన్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు స్వామిదాస్, మండల ఉపాధ్యక్షులు దావిద్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గోపాల్, వెంకట్, శీను, శ్రీకాంత్, ప్రసాద్, అరవింద్, శీను, జగదీష్, మోహన్, వెంకట్, రాకేష్, లాజర్, తదితరులున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే సీమాంధ్ర పాలన



- పట్నం నరేందర్‌రెడ్డితోనే కొడంగల్ ప్రజలకు గౌరవం
- వ్యక్తిగతంగా అభివృద్ధి చెందింది రేవంత్ రెడ్డే
- కొడంగల్ నాయకులు

నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తే సీమాంధ్రపాలన వస్తుందని మలిదశ ఉద్యమకారులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు వహాబ్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్, కోస్గి దస్తప్పలు అన్నారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను డబ్బులతో కొంత మందిని కొన్నారన్నారు. ఇంకా కొంతమంది నాయకులను కొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు.గ్రామాల్లో ఉన్న ప్రజలు గమనించాలని నోట్లు, ఓ ట్లు, సీట్లు కొనే నాయకులు కావాలా? ఆచరణలో, అభివృద్ధి చేసే నాయకుడు కావాలా? ప్రజలు నిర్ణయించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ టీడీ పీ, వైఎస్ఆర్ టీపీ, అధినేతలు చంద్రబాబు, షర్మిళ మీకు మద్దతు తెలుపుతున్నారంటే మళ్లీ సీమాంధ్ర పాలన కొనసాగించడం కోసం సీమాంధ్ర పెట్టుబడుదారుల పాలన రావాలని చూస్తున్నారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మరోసారి ఆంధ్ర పాలకుల చేతిలోకి పోకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు తప్ప, ప్రజాసంక్షేమానికి ఏ ఒక్క నాయకుడూ కృషి చేసిన ఘనత లేదన్నారు. వ్యక్తిగత అభివృద్ధి, దోపిడీ వ్యవస్థను పెంపొందించడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. మళ్లీ కేసీఆర్, బీఆర్ఎస్, నరేందర్‌రెడ్డి గెలిస్తేనే ప్రజా పాలన సాధ్యమవుతుందని తెలిపారు.

బీసీల ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-పరిగి

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న బీసీల ఆత్మగౌరవ సభకు పరిగి నుండి మంగళవారం బీసీ నాయకులు, బీజేపీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. బీజేపీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సభకు ముఖ్యఅతిథిగా ప్రధాని మోడీ హాజరై బీసీల రాజ్యాధికారానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన ప్రకటన చేయబోతున్నా రని తెలిపారు. బీజేపీ జిల్లా నాయకులు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రలోభాల నాయకులు ఎన్నికల తరువాత కనిపించరు

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- భూత్క కన్వీనర్లు, ముఖ్యనేతల సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి ప్రలోభాలకు గురిచేసే నాయుకులు ఎన్నికల తరువాత కనిపించరని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బొంగుళూర్ గేటు వద్ద జరిగిన బీఆర్ఎస్ పార్టీ భూత కన్వీనర్లు, అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. ఓట్ల కోసం మాత్రమే వచ్చే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు నమ్మరని చెప్పారు. నిరంతరం ప్రజల్లో ఉండి చేదోడు వాదోడుగా నిలిచే బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు సంక్షేమంతో బీఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెచప్పుడుగా మారిందని వివరించారు. మంచి చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని గుండెల్లోపెట్టుకొని చూసుకుంటారని చెప్పారు. ప్రతి ఇంటికి కేసిఆర్ ప్రభుత్వం ద్వారా ఏదో ఒక మేలు జరిగిందని దీనిని గుర్తు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. పిల్లికి బిచ్చం పెట్టని కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికలప్పుడు మాత్రం ప్రజలపై ప్రేమ ఒలకబోస్తాడని ధ్వజమెత్తారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా వెయ్యికుటుంబాల్లో ఉద్యోగాలిప్పించిన ఎమ్మెల్యే మంచిరెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి ఏ మాత్రం పోటీ కాబోడని చెప్పారు. కార్యక్రమంలో యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సత్తు వెంకటరమణరెడ్డి, రైతు బంధు చైర్మన్ లక్ష్మా రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ సత్తయ్య, మార్కెట్ చైర్మెన్ చంద్రయ్య, మండలాధ్యక్షులు రమేష్ గౌడ్, బుగ్గరాములు, కిషన్ గౌడ్, చీరాల రమేష్, మున్సిపల్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కొప్పు జంగయ్య, అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జక్కరాంరెడ్డి, మంకు ఇందిర, మహేష్ గౌడ్, రామోదర్, సత్యనారాయణ రెడ్డి, అల్వాని, సుకన్య, అనితాగౌడ్, భారతమ్మ లక్ష్మి పెద్దసంఖ్యలో మాఖ్య నాయకులు పాల్గొన్నారు.





సొంతగూటికి సీనియర్ నాయకులు

- కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

వట్టినాగులపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌ను పూర్తిగా ఖాళీ చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్, మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్, కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ కీలక యువ నాయకులు గణేష్‌సింగ్, ధర్మపురి, ముత్యంరెడ్డితో పాటు యువకులు, సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మపురి, ముత్యంరెడ్డి, శిశుపాల్‌సింగ్, గణేష్‌సింగ్, రాములు, నరేష్, రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటు రాష్ట్రంలో ఇటు షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని అన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని తెలిపారు. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. గత తొమ్మిది ఏళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించామని అన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి షాద్‌నగర్‌లో గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రోళ్ల నరసింహా, ఈర్లపల్లి రమేష్, ఆకన్ పల్లి అర్జున్, ఈర్లపల్లి శేఖర్, ఈర్లపల్లి దినేష్, ఈర్లపల్లి నందు, ఈర్లపల్లి యాదయ్య, కల్వకోల్ శంకరయ్య, రామునట్ల రాములు, దేశాల బుచ్చయ్య ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం బాలరాజు, బీఆర్ఎస్ పెంజర్ల గ్రామ అధ్యక్షులు చెక్కల సత్తయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మామిడి దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి రాజు, ఆకంపల్లి సహదేవ్, దేశాల జైపాల్, దేశాల భీమయ్య, సంగుడం జంగయ్య, వెంకట రాములు తదితరులు ఉన్నారు.



వర్గీకరణకు సహకరించిన వాళ్ళకే మాదిగల మద్దతు

- మాదిగల బలగమెంతో చూపిద్దాం
- విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్

నవతెలంగాణ-కేశంపేట

ఎస్సీల వర్గీకరణకు సహకరించిన వాళ్లకే వచ్చే ఎన్నికలలో మాదిగల పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేష్ మాదిగ అన్నారు. మంగళవారం కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థుల మధ్య విశ్వరూపం మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాదిగ మాట్లాడుతూ అధికార దాహానికి ఓట్ల రూపకంగా మాదిగలం ప్రతి ఎన్నికలలో మోసపోతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మనమంతా విద్యావంతులం అయినప్పుడే నాయకుల నిజస్వరూపానికి సంకెళ్లు వేయగలమన్నారు. విద్యావంతులైన వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగ సాధింపులో వర్గీకరణ ఒక అడ్డుగోడల నిలిచి మాదిగలను మనోవేదనకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 11న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేసుకొని మాదిగల బలం,బలగం ఎంతో ప్రపంచనికీ చూపిద్దామని పిలుపునిచ్చారు. మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ ఫలించని ఆవేదనను ప్రధానికి ప్రత్యక్షంగా చూపించేందుకు ఈసభను సద్వినియోగం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర శ్రీను మాదిగ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్



మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో జైపాల్ యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు, ఉపాధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సరిత పంతు నాయక్, రాంనుంతల సర్పంచ్ వడ్త్యావత్ సోనా శ్రీను నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పెంట నోళ్ల గణేష్ రాజీనామా

- నేడు అనుచరులతో కలిసి అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక



నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పెంట నోళ్ళ గణేష్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నేడు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ చేరనున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇతర పార్టీలకు స్థానం లేదని, షాద్నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తిరిగి గెలుస్తారని అన్నారు. బీఆర్ఎస్ గెలుపునకు తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

అనుమానస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల కేంద్రంలోని లింగాయ కుంట చెరువులో సోమవారం రాత్రి అనుమానాస్పదంగా పెరమండ్ల శాంతమ్మ(48) అనే మహిళ మృతిచెందింది. ఎస్ఐ శ్రీనివాస్ వివరాల ప్రకారం తలకొండపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ సోమవారం కనిపించకుండా పోయిన ఆమె మంగళవారం చెరువులో మృతదేహంగా కనిపించింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అసమ్మతి వీడి..హస్తం కలిపి

- కలిసి వస్తున్న అసమ్మతి వాదులు
- ప్రచార పర్వంలోకి దూకుతున్న కాంగ్రెస్ శ్రేణులు
- చక్రం తిప్పుతున్న మల్ రెడ్డి రాంరెడ్డి
- తాజాగా మీడియా ముందుకు మర్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సల్లారుతుంది. ఒక్కొక్కరు కలిసి వస్తున్నారు. అసమ్మతిని వీడుతున్నారు. హస్తంతో కలిసి వస్తున్నారు. గత వారం రోజులుగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఆయన సోదరులు మల్‌రెడ్డి రాంరెడ్డి కలిసి రావడంతో అసంతృప్తి వాదులతో చర్చలు జరుపుతున్నారు. చేతులను కలుపుతున్నారు. దాంతో ఒక్కొక్కరుగా అసమ్మతిని వీడుతున్నారు. ప్రచార పర్వంలోకి దూకుతున్నారు. అందులో భాగంగానే మర్రినిరంజన్ రెడ్డితో చర్చలు జరిపారు. ఆయన మీడియా ముందుకు వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ప్రకటించారు.

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం తొమ్మిది మంది నాయకులు పోటీపడ్డారు. చివరకు రంగారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఈ తరుణంలో ఆ పార్టీలో ఆశావాలు మర్రి నిరంజన్ రెడ్డి, దండం రామిరెడ్డి, శేఖర్ గౌడ్, శివకుమార్ పలువురు పోటి పడ్డారు. చివరకు అధిష్టానం రంగారెడ్డికి అవకాశం ఇచ్చింది. దాంతో ఆశావాహులు నిరుత్సాహానికి గురయ్యారు. రంగారెడ్డి దూరంగా ఉన్నారు బాగా సీనియర్ నాయకులైన కోదండ రెడ్డి, శేఖర్ గౌడ్ కలిసి ప్రచారపర్వంలో కలిసిపోయారు. ఇక మర్రి నిరంజన్ రెడ్డి మాత్రం ఇప్పటివరకు దూరంగా ఉంటూ వచ్చారు.

చక్రం తిప్పిన రాంరెడ్డి..

ప్రచార పర్వంలో నిరుత్సాహానికి గురైన నాయకులను కలుపుకోవడంలో రంగారెడ్డి కొంత వెనకడుగు వేసిన రంగారెడ్డి ఎంట్రీతో సీన్ మారిపోతుంది. అలకబూనిన ఒక్కొక్క నాయకుని కలుస్తూ మచ్చిగా చేసుకుంటున్నారు. అందులో భాగంగానే మరీ నిరంజన్ రెడ్డిని జాతీయ నాయకులతో కల్పించే ప్రయత్నం చేశారు. వారి చర్చల అనంతరం సానుకూలంగా స్పందించిన నిరంజన్ రెడ్డిని మరోసారి రాంరెడ్డి, రంగారెడ్డి, జడ్పీటీసీ మహిపాల్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిశారు ప్రచారానికి కలిసి రావాలని కోరారు. దాంతో నిరంజన్ రెడ్డి నివాసంలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ నాయకులందరినీ ఆహ్వానించారు. ఒకే వేదికపై కూర్చొని అధికార బీఆర్ఎస్ పార్టీకి సవాలు విసిరారు. సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటర్‌ను కలవాలని సూచించారు.

చేరికలపై దృష్టి

కాంగ్రెస్ పార్టీ చేరికలపైనే ప్రధాన దృష్టి కేంద్రీకరించింది. ఇతర పార్టీల్లో ఇబ్బందులు పడుతున్న నాయకులను కలుస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారు. టీడీపీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, అధికార పార్టీ పెద్ద అంబర్ పేట మున్సిపల్ అధ్యక్షులు కృష్ణారెడ్డిని పార్టీలో కలుపుకున్నారు. ఆదిభట్ల మున్సిపల్ బీఆర్ఎస్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ భాను తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరినీ పార్టీలో చేర్చుకోవడంలో మల్ రెడ్డి రంగారెడ్డి సోదరుడు మల్ రెడ్డి రాం రెడ్డి కీలక



పాత్ర పోషించారు.

దండం రాంరెడ్డి వేరు కుంపటి..

మరోవైపు టికెట్‌ను ఆశించి భంగపడిన దండెం రాం రెడ్డి వేరుకుంపటి పెట్టారు. కాంగ్రెస్‌కు రెబ్‌లుగా నామినేషన్ దాఖలు చేశారు పోటీలో ఉంటున్నట్లు ప్రకటించారు. బీ ఫాం తనకే వస్తుందని దీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆయన కూడా తమతోనే కలిసి వస్తారని అభ్యర్థి పేర్కొంటున్నారు. ఆయనతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చలు జరుపుతుందన్నారు. పార్టీలో టికెట్టు ఆశించడం తప్పు కాదని, అధిష్టానం నిర్ణయం మేరకు టికెట్ వచ్చిన అభ్యర్థికి కలిసి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ నాటికి అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి మాత్రమే పోటీలో ఉంటారని, ప్రతి ఒక్కరూ కలిసి పని చేస్తారని పేర్కొంటున్నారు.

మనసులు కలిసిన...

అభ్యర్థికి వ్యతిరేకంగా నిలిచిన వారందరూ ఒక్కొక్కరుగా మనుషులు కలిసినా .. మనస్సులు కలిసేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ గెలుపునకు సంయుక్తంగా కృషి చేస్తే 36 సంవత్సరాల చిరకాల కాంగ్రెస్ శ్రేణుల కోరిక నెరవరుతుంది.



నామినేషన్ వేసిన కాంగ్రెస్ రెబల్ దండం రాంరెడ్డి

షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి

నవతెలంగాణ-కొత్తూరు



షాద్‌నగర్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి అన్నారు. మండలంలోని పెంజర్ల గ్రామంలో చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. 1200 మంది విద్యార్థుల బలిదనాలను చూసి తట్టుకోలేక తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని సోనియాగాంధీ రుణం తీర్చు కోవడానికి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, షాద్‌నగర్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు గోవర్ధన్, సుమన్, గిరి, శేఖర్, జగన్ రెడ్డి, బోజిరెడ్డి, బాల్‌రాజ్, భాస్కర్, అఫ్రోజ్, సురేందర్, కృష్ణ చారి, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి మాధవి

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. హస్తం గుర్తుపై ఓటేసి తన భర్త నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజపల్లి, సంకటోనిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు అవ్వారి శివలింగం, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, అలీం, సురేష్ నాయక్, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నామినేషన్

- హడావిడి లేకుండా నామినేషన్ దాఖలు చేసిన అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్



షాద్‌నగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అంజయ్య యాదవ్ సింపుల్‌గా హడావిడి హంగామా లేకుండా నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. ఒక ప్రపోజర్‌తో పాటు మరో ముగ్గురితో నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవరావుకి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్దకు చేరుకొని విలేకరులతో మాట్లాడారు. గత రెండు పర్యాయాలుగా కేసీఆర్ సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వ ఫలాలను షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అందేలా పనిచేశానని అన్నారు. అభివృద్ధి సంక్షేమాలను మరింత కొనసాగించాల్సిన అవసరం ఉందని, మరో మారు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. అంతకుముందు పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీనియర్ అడ్వకేట్ రాజగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



అంజన్నను గెలిపించాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టూ నాయక్

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజన్నను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మిట్టు నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్‌తో కలిసి మల్లాపూర్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాద్‌నగర్‌లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి నాయక్, నాయకులు మోహన్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లూబ్యా నాయక్, వార్డ్ మెంబర్ చందర్ నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో రెబల్‌గా పోటీ చేస్తా

- అధిష్టానం నా సేవలను గుర్తించలేదు
- అనుచరుల సూచన మేరకు పోటీ
- ప్రజలు నా వైపే ఉన్నారు..
- కాంగ్రెస్ నేత సున్నపు వసంతం
- విలేకరుల సమావేశంలో స్పష్టం



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం స్పష్టం చేశారు. తన సేవలను పార్టీ గుర్తించలేదన్నారు. తన అనుచరులు, అభిమానుల సూచన మేరకు రెబల్‌గా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వసంతం మాట్లాడారు.. చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు. దాంతో తీవ్ర భంగపాటుకు గురైనట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించినప్పటికీ అధిష్టానం తన సేవలను గుర్తించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తన వైపే ఉన్నట్టు తెలిపారు. తన రాజకీయ భవిష్యత్ కోసం అనుచరులతో చర్చించినట్టు తెలిపారు. రెబల్‌గా పోటీ చేయాలని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేసినట్టు తెలిపారు. వారి అభీష్టం మేరకు రెబల్‌గా పోటీ చేస్తానని ప్రకటించారు. బుధవారం చేవెళ్ల అసెంబ్లీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనా లని కోరారు. తనకు నాకు మనోధైర్యాన్ని తెలియజేస్తూ తన గెలుపునకు కృషి చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం







- ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్
- గులాబీమయమైన ప్రచారం

నవతెలంగాణ-కోట్‌పల్లి

రాష్ట్రం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని వికారాబాద్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బార్వాద్ గ్రామంలో ప్రచార రథం ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమైందని ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం దేనిని తెలిపారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రతి ఇంటికీ సంక్షేమ కార్యక్రమాలు అందాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బార్వాద్ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పయజోద్దీన్,రైతుబంధు మండల అధ్యక్షుడు సాయన్న, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెంటయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు మైనోద్దీన్, నాయకులు మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గౌరీ శంకర్, వివిధ గ్రామాల సర్పంచులు మల్లయ్య, ఎంపీటీసీలు బందయ్య, నాయకులు తదితరులున్నారు.



మండల కేంద్రంలో మంగళవారం జిల్లా మండల బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ యువనాయకులు



నవతెలంగాణ-పూడూర్

తెలంగాణ ప్రభుత్వంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందాయని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే పరిగి నియోజకవర్గంలో ప్రజలకు సేవలందిస్తానని అన్నారు. కాంగ్రెస్ నుండి యువనాయకులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, జడ్పీటీసీ మలిపెద్ది మేఘమాల ప్రభాకర్ గుప్తా, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచ్ నవ్య నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజేందర్ గ్రామ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షులు రామచంద్రయ్య పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజరుద్దీన్ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు



మండలంలోని పట్లూర్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-పరిగి

మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలో 15 మంది కాంగ్రెస్ నాయకులు, మండలం రాఘవపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగయ్య తన అనుచరులు, చిట్యాల గ్రామం 9వవార్డ్ నుండి వెంకటయ్య, చెన్నయ్య, మరో 12 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఫరూక్, ఎండీ. ఆశ, జలాల్, ఫరూక్, అయ్యూబ్, అశ, అక్రం, ఫకీర్ మియా, అబ్దుల్, ఎండీచాన్, మన్నాన్, ఇక్బాల్, తాయర్, గౌస్, సాదిక్, ఇస్మాయిల్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని కోట్‌మర్పల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అన్వర్ మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు

- అన్వర్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం
- పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దేముల్

బీఆర్ఎస్ యువ నాయకుడు అన్వర్ గుండెపోటు మరణం పార్టీకి తీరని లోటు అని పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో యువనాయకుడు అన్వర్ మృతి చెందారు. విష్ణుఅన్న యువసేన సభ్యులు అన్వర్ కుటుంబాన్ని పరామర్శించి సొసైటీ చైర్మన్ ద్వావరి విష్ణువర్ధన్‌రెడ్డి సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సొసైటీ చైర్మన్ విష్ణుఅన్న యువసేన అధ్యక్షులు ద్వావరి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్‌కు యువనాయకుడు అన్వర్ చేసిన సేవలను గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నా రు. కార్యక్రమంలో విష్ణుఅన్న యువసేన సభ్యులు రవికిరణ్, శేఖర్, నరేష్, చిన్న శ్రీకాంత్, శీను, మోసిన్, ఆదిల్,జమీల్, పిట్ల రాములు, రాందాసు, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని తుమ్మలపల్లిలో మంగళవారం మాజీ సర్పంచ్ దాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కర్నే రాజు, రాజిరెడ్డి, మచ్చేందర్, జయరాజ్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-మర్పల్లి

మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలి



- బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్
- ఆమనగల్‌లో గొర్ల కాపర్ల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆమనగల్

మరోసారి తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మంగళవారం ఆమనగల్ పట్టణంలో గొర్ల కాపర్ల ఆత్మీయ సమ్మేళనం సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా జైపాల్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఇప్పటి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరోసారి తనకు అవకాశం కల్పిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు మొదటి విడతలో 3.80 లక్షల కుటుంబాలకు గొర్రెల యూనిట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఎన్నికల అనంతరం రెండవ విడత గొర్రెల పంపిణీ చేస్తామని అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్సీ ఎగ్గం మల్లేష్, రాష్ట్ర షిప్, గోట్ చైర్మెన్ బాలరాజ్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ గొల్ల కురుమ యాదవ సోదరులు ఏకతాటిపై నిలిచి జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, క్యామ మల్లేష్, తోట గిరి యాదవ్, నిట్ట నారాయణ, నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన గొర్ల కాపర్ల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- గడపగడపకు ప్రచారంలో కౌన్సిలర్ వనం శ్రీనివాస్

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి



బీఆర్ఎస్ పాలనలో కొంగరకలాన్ ప్రాంతం రూపు రేఖలు మారుతున్నాయని కొంగర కలాన్ కౌన్సిలర్ వనం శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మద్దతుగా కొంగరకలాన్‌లో నిర్వహించిన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంచిరెడ్డి అభివృద్ధిని, సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రాంతాన్ని తీర్చిదిద్దిన కారు గుర్తు పార్టీకి ఓటు వేసే రుణం తీర్చుకుందామని ఆయన పిలుపునిచ్చారు. పట్టుబట్టి కలెక్టర్ కార్యాలయాన్ని కొంగరకలాన్ కు తెచ్చి అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డికి ఈ ప్రాంత ప్రజలు అండగా నిలబడాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వారి వేధింపులు తట్టుకోలేక ఈ ప్రాంత అభివృద్ధి వెనుకబడుతుందని, ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. భావితరాల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యువనాయకులు నర్శగల్ల ప్రవీణ్, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ కుమారుడు భాను ప్రసాద్ వెల్జాల్ స్కూల్ దగ్గర బైక్ ను ఆటో డీకొని భాను ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు విజయకుమార్‌రెడ్డి మంగళవారం మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు. మణికంఠ, అశోక్, సాయికుమార్, సంజీవ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి



రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఎంఐఎం పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు నయీం ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పట్టణంలోని ఆయన నివాసంలో కలిశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీతో కలిసి రావాలని ఆయనని ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, వెల్దండ మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్,నాయకులు అంజద్ ఖాన్,ముక్రంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కసిరెడ్డిని గెలిపించాలి

- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కసిరెడ్డి మాధవిరెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలిపించాలని అభ్యర్థి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని చుక్కపూర్ గ్రామపంచాయతీ లో నారాయణ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కుమార్ యాదవ్, ఎండి తయర్, జంగయ్య, ప్రకాష్ రెడ్డి, రంగారెడ్డి, రేణు రెడ్డి, డేవిడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కసిరెడ్డి మాధవి నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి ఆమె నియోజకవర్గంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్ రామ్, ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు అభినవ్ రెడ్డి, కృష్ణ నాయక్, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామానికి చెందిన ఆమంచ లింగం, సిరిగిరి రవీందర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, ఎంపీటీసీ సభ్యులు మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్, సర్పంచులు ముద్వెంటి సులోచన సాయిలు, హరిచంద్ నాయక్, ఉపసర్పంచ్ బండి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి కల్వకుర్తి అభివృద్ధి రూపురేఖలే మారుస్తాను





- బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి

నవతెలంగాణ-తలకొండపల్లి

ఒక్కసారి అవకాశం ఇవ్వండి కల్వకుర్తి అభివృద్ధి రూపురేఖలే మారుస్తానని బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి, మెదక్ పల్లి,రాంపూర్,లో హెూరెత్తిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు కల్వకుర్తి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె వాడ, తాండలు గ్రామపంచాయతీలు కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. గెలిపిస్తే కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పండు ప్రసాద్, మండలాధ్యక్షులు రవి గౌడ్, బక్కి కుమార్, నీలకంఠ పాండు, శ్రీనివాస్ చారి, తిరుపతయ్య, సుదర్శన్ , బాలకృష్ణ, పద్మ అనిల్, బిక్షపతి చారి, శ్రీశైలం, మధు, ప్రభాకర్, శ్రీకాంత్ చారి, చంద్రమౌళి, రాజు, కుమారు, శ్రీను, మండల నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను ఓడించాలి

- బండ్లగూడలో ఇంటింటి ప్రచారం
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌ను చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. మంగళవారం బండ్లగూడ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన గ్యారంటీలను తప్పని సరిగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎ బ్లాక్ అధ్యక్షులు నవీన్‌కుమార్, బండ్లగూడ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ అంజనేయులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు ముద్దం రాము, నాయకులు కొరివి గణేష్, ప్రేంకుమార్, అంకం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్ టీంకురెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం


నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మంగళవారం బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. గత ఎన్నికల్లో రెండు పర్యాయాలు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన ఆచారిని ప్రస్తుత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దుద్య నాయక్, రాందాస్ నాయక్, రెడ్యా నాయక్, వీరయ్య, మోహన్ రెడ్డి, శంకర్ నాయక్, మాన్య నాయక్, సాయిలాల్ నాయక్, చందన్, దశరథ్, చత్రు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయని ఎమ్మెల్యేను ఓడించాలి

- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ

నవతెలంగాణ-గండిపేట్



అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను చిత్తుగా ఓడించాలని నార్సింగి మున్సిపాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపుల్లి కృష్ణ (కిషన్) ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నార్సింగిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటమి భయం పట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు ప్రచారం సైతం తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఎలాంటి అభివృద్ధి చేయని నాయకులు ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎక్కడ అభివృద్ధి పనులు చేశారో మొదట ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని నాయకుడిని ఓడించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాం

- గంధంగూడ నాయి బ్రహ్మణ సంఘం

నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్‌ను గెలిపించుకునేందుకు కస్తూరి నరేందర్ వేంట ఉంటామని గంధంగూడ నాయిబ్రహ్మణ సంఘం నాయకులు అన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి మున్సిపాలిటీ నుంచి నాయినిబ్రహ్మణ సంఘం నాయకులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. యువతే పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయిబ్రహ్మణ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ గెలుపు ఖాయం









- ఇంటింటి ప్రచారం నిర్వహించిన నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. మంగళవారం నియోజకవర్గంలో నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ గ్రామంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి గ్రామంలో ఛైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, మాజీ ఎంపీటీసీ నాగేష్‌యాదవ్, సినీయర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ సమక్షంలో, కోకాపేట్‌లోని 4వ వార్డులో అరికె మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, మణికొండ మున్సిపాలిటీలో నేక్నాంపూర్, ఆల్కాపూర్ టౌన్ షిప్పుల్లో మార్కెట్ మాజీ డైరెక్టర్ నిలేష్ ప్రసాద్ దూబె, బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాంలు, కౌన్సిలర్లు, నార్సింగిలో వైస్ ఛైర్మెన్ వేంకటేష్‌యాదవ్, అధికార పక్ష కౌన్సిలర్లు,. బండ్లగూడల్లో మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్, రాందాస్ సమక్షంలో బీఆర్ఎస్ గెలుపు కోసం జోరుగా ప్రచారం నిర్వహించారు.

మంచిరేవులలో బీఆర్ఎస్‌లో చేరికలు

నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల గ్రామానికి చెందిన యువత ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మార్కెట్ వైస్ ఛైర్మెన్ మేకల ప్రవీన్‌యాదవ్, సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ కమలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు పొన్న రమేష్, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.









గాంధీకి మరో అవకాశం ఇవ్వండి



- మాజీ కార్పొరేటర్ సాయిబాబా

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గాంధీకి మరో అవకాశం ఇవ్వాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి, కేశవ్‌నగర్‌లలో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజునాయక్, మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, గ్రంధాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, సతీష్, నరేష్, అంజమ్మ,ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్, జగదీశ్, సీనియర్ నాయకులు నారాయణ, రమేష్ గౌడ్, అనిల్, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ మహిళా సంఘం సమావేశం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి ఐక్యవేదిక అధ్యక్షులు అడ్వకేట్ రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవే దిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లా డుతూ బీసీ సంఘాలు బలోపేతం కావాలని జనాభాలో సగ భాగం ఉన్న మహిళలు సంఘాలు ఏర్పాటు చేసుకొని న్యాయం కోసం ఉద్యమించా ల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. మహిళలకు ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువ ఉన్నాయని, ఉపాధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయం అం దించడానికి ముద్ర లోన్, బీసీ లోన్, వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ రుణ సౌక ర్యం ఉందని తెలిపారు. కాలనీ సమస్యలు, స్త్రీల సమ స్యలను పట్టించుకోని బీసీ సంఘాలన్నీ పరస్పరం సహకరించు కొని పరిష్కారం చేసుకుందామని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ మాట్లాడుతూ మహిళలకు ఎన్నో పథకాలు ఉన్నాయని, సంక్షేమ పథకాలు ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డ్స్ ఉపాధి అవకాశాలు పొందా లని తెలిపారు. కుమార్ యాదవ్ యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘాల ద్వారా ఐకమత్యంతో ఏకత్వం నిర్ణయం తీసుకొని మన ఓటు మనకే వారికే వేసి గెలిపించుకోవాలన్నారు. ఆర్.అనిత, జి.నాగమణి, జి.పున్న మ్మ, మౌనిక, వసంత ఎస్ లక్ష్మి, శేష భాయి, కళ్యాణి, లక్ష్మి కుమారి, పద్మ పాల్గొన్నారు.

'వడ్డెర వృత్తిదారులకుక్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలి'

నవతెలంగాణ-తుర్కయంజాల్



వడ్డెర వృత్తిదారులకు గుట్టలు, క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ ప్రజాసంఘాల కార్యాలయంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుంచం వెంకటకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్‌లు మాట్లా డుతూ వడ్డెర వృత్తిదారులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వారి బతుకులు మాత్రం మారలేదని అన్నారు. వడ్డెర వృత్తిదారులు నేటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి సమాజానికి దూరంగా ఉన్నారని, ఈ రాష్ట్రంలో సుమారుగా 4000 సొసైటీ లు ఉన్న ఇప్పటికీ కూడా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయడం లేద న్నారు. అంతే కాకుండా వడ్డెర వృత్తిదారులు చనిపోతే కనీసం ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించడం లేదని, వెనుకబడిన వడ్డెర కుటుంబాలకు వడ్డెర బంధును ప్రకటించి వెనుకబడిన ప్రతి కుటుంబానికీ రూ.10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర ముఖ్యసలహాదారులు రూపని లోకనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని వారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజు, శంకర్, గుంజె బాలరాజు, ఓడ్డన్న, పసుపుల శ్రీను, బాలయ్య, నర్ర పాండు, గండికోట సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి కౌన్సిలర్



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గుండా భాగ్యమ్మ ధనరాజ్ మంగళవా రం టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎల్. బి. నగర్ నియోజ కవర్గ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, స్థానిక కౌన్సిలర్స్ కుంట ఉదయశ్రీ, మేతరి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కేసీఆర్ కృషి

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- ఆర్కేపురం డివిజన్‌లో ఆర్యవైశ్య అత్మీయ సమ్మేళనం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేశారని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని వాసవి కాలనిలో గల వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో 'ఆర్య వైశ్య ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఆర్యవైశ్యులకు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో కూడా సీఎం కేసీఆర్ సముచితమైన స్తానం కల్పించారన్నారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మానవీయ కోణంలో ఆలచించి అనేక పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇప్పటికే అమలవుతున్న కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాలు సమాజంలో అనేక మార్పులకు కారణం అయ్యాయన్నారు. దేశంలోనే మొదటిసారి రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగగా మార్చారన్నారు. ఇవేవీ ఎన్నికల వాగ్దానాలు కావాని అందరి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు అన్నారు. అలాగే ప్రస్తుత మెనిఫెస్టోను వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచకుండా,ఫలితాలు రాగానే పెంచుతారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు. రూ.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు రూ.5 వేలు, రూ.4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ రూ.6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెలా సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా రూ.3 వేలు అందిస్తామని, రైతుబీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరం నియోజ కవర్గంలో రైతు బంధు పథకం ద్వారా ఇప్పటివరకు రూ.389 కోట్లు, రైతు బీమా ద్వారా రూ.24 కోట్లు, రుణమాఫీ కింద రూ.87 కోట్లు ,ఆసరా పెన్షన్లు రూ.576 కోట్లు, కళ్యాణాలక్ష్మి కింద రూ.108 కోట్లు, షాది ముబారక్ పథకంతో రూ.51 కోట్లు, ముఖ్యమం త్రి సహాయనిధితో 1రూ.5 కోట్ల సహాయం చేసినట్టు వివరించారు. 84 కుల సంఘాలకు స్థలాలు కేటా యించి ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించి నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారిందన్నారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్ పేట్, తుక్కుగూడ, జల్ పల్లి జంట కార్పొరేషన్లు, జంట మున్సిపాలిటీల్లో రూ. 832 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు. రూ.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి రూ. 10 కోట్లు, రూ.450 కోట్లతో రోడ్ల అభి వృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.284 కోట్లు, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రూ.160 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్టు మంత్రి వివరించారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి తనను మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, గ్రంథాల య సంస్థ చైర్మన్ శ్రీధర్, సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, చంద్రయ్య గుప్తా, పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, మహిళ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.











ఆవుపేడతో ప్రమిదల తయారీపై అవగాహన

- 'ఎకో దివాస్' వర్క్‌షాప్ నిర్వహణ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పర్యావరణ అనుకూల ప్రమిదల తయారీతో మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని నాగోల్‌లో 'ఎకో దివాస్' వర్క్‌షాప్ నిర్వహించారు. బీజేపీ జాతీయ నాయకురాలు కరుణా గోపాల్ ఇంపాక్ట్ హబ్ భాగస్వామ్యంతో ఈ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫర్ ఫ్యూచర్ సిటీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కరుణా గోపాల్ మాట్లాడుతూ గోమయ ప్రమిదలపై అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వ్యర్థాలను తగ్గించడం, వనరులను సంరక్షించడం, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం ముఖ్యమని, ఇది 'సర్క్యులర్ ఎకానమీ' అనే భావనపై అందరి దష్టిని ఆకర్షిస్తుందన్నారు. ఆవు పేడను ఉపయోగించి ప్రమిదలను రూపొందించాలనే ఆలోచన ఒక వత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతుందన్నారు. అది మహిళలకు సాధికారత కల్పిస్తుందన్నారు. ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్ విజనరీ వ్యవస్థాపక బృందం డాక్టర్ నాగరాజ, జ్యోష్నా రెడ్డి కల సాకారమైందన్నారు. ఆవు పేడ, నిర్మల్య (పువ్వుల వ్యర్థాలు) నుంచి తయారైన డయాలను పండుగ తర్వాత తోటలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగించవచ్చన్నారు. దీపావళి తర్వాత ఉత్పన్నమయ్యే వ్యర్థాల సమస్యను అధిగమిం చడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అమెరికాకు చెందిన ఎనాక్టస్ సంస్థతో పాటు ఐఐటీ - ఢిల్లీ విద్యార్థులు చేపట్టిన 'ఆర్త్' కార్యక్రమాన్ని ఉటంకిస్తూ.. ఈ ప్రాజెక్ట్ కుండల కొలిమి 173 టన్నుల ఉద్గారాలను నిరోధించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ అటవీ నిర్మూలనను నివారించడానికి, దహన సంస్కారాల సమయంలో ఏర్పడే వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ఆవు పేడతో చేసిన చెక్క దుంగలకు పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయంగా క్లీన్-ఎనర్జీ బయోమాస్ 'లాగ్‌లను' రూపొందించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ సుమారు 2.3 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్, 4,500 టన్నుల మీథేన్ నుంచి తప్పించుకోకుండా నిరోధించ గలదని అంచనా వేయబడిందన్నారు. ఇంపాక్ట్ హబ్ లీప్‌జిగ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మార్టిన్ స్టోహెర్ మాట్లాడుతూ ఇంపాక్ట్ హబ్ కు ఇది ఎంతో ప్రత్యేకమైనదని ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్‌కు ఆయన అభినందనలు తెలపారు. 'ఎకో-దివాస్' ఈవెంట్ కు వంద మంది మహిళలు హాజరయ్యారు.

ఓటరు .. దేవుడైన వేళ

ఓట్ల ముచ్చట్లు

ఐదేళ్లకోసారి
ఓటరు దేవుడైతడు ..
నాయకుల
తలరాతలను మార్చే
పరమాత్ముడైతడు ..

ఓట్ల పండుగ వరకు
ఓటరు దేవుడికి
నిత్యాభిషేకాలే...
ధూపదీప నైవేద్యాలే ...

కులమతాలపరంగా
గుడిగోపుర నిర్మాణ హామీలే..
కలాలకు గళాలకు
భారీ తాయిలాల సమర్పణలే..

ముదుపులతో
మాటల పొగడ్తలతో
ప్రసన్నతకై నాయకభక్తుల
భక్తిపారవశ్యం పరాకాష్టే ..

మెర్క్యూరి నవ్వుల్తో మురిపిస్తూ
మంత్రిస్తరు ..
మీ సేవలో కర్పూర హారతినై
కరిగిపోతానని నమ్మిస్తరు ..
ఓటరు దేవుడికి అలవోకగా
గాలమేస్తరు ..

అవసరం తీరినంతనే
మ్యాటర్ మార్చి మీటర్ ను
బిగిస్తరు నాయకభక్తులు ...

ఎన్నికల తంతు ముగిసిందా
ఓటరు దేవుడు
ఎడారిలో ఏకాకైతడు..
భక్తులు కాస్తా భగవద్రూపులుగా
రూపాంతరం చెందుతరు..

ప్రజాభివృద్ధికై
నిరంతరం కంకణబద్ధులయ్యే
నాయకమణులెవరో ...

కుయుక్తులతో అనునిత్యం
ప్రజాకంటకంగా ప్రవర్తించే
నాయకాధములెవరో ....

నిగ్గదీసి అడగాల్సింది ..
పాశుపతాస్త్రాన్ని
ప్రయోగించాల్సింది ..
మన్నికైనవారిని
ఎన్నికచేయాల్సింది ..
ఓటరు దేవుళ్ళే.. మరి...

- బాదేపల్లి వెంకటయ్యగౌడ్

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తా

- అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం కృషి చేస్తా
- తెలంగాణ పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి
- తెలంగాణ రాష్ట్రంలో కొత్త ముఖ్యమంత్రి వస్తాడు : టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-ఆదిభట్ల

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలమేరకు పార్టీ గెలుపునకు తన శాయశక్తుల కృషి చేస్తానని , తనతోపాటు ఎంఎన్ఆర్ యువసేనా కూడా కలిసి వస్తుందని టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని తమ ఫాం హౌస్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి ఇబ్రహీంపట్నం టికెట్ ఆశించిన తనకు టికెట్టు రాకపోవడంతో కొంత నిరాశ చెందిన విషయం వాసమే అయినప్పటికీ , కాంగ్రెస్ పార్టీ మారేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా పార్టీ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ కోసం తాను, తనతో పాటు ఎంఎన్ఆర్ యువసేనా కూడా కాంగ్రెస్‌ను గెలిపించడానికి కృషి చేస్తుందన్నారు. తదనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్త ముఖ్య మంత్రి వస్తాడు, వచ్చిన మొట్టమొదటి సంతకంతోనే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్, కిషన్ రెడ్డి మోసం చేసిన డబ్బుతోనే పథకాలు అందిస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడినీ గుర్తింస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడినటువంటి పార్టీ కాంగ్రెస్ అని, ఏదో మాకు అన్నదమ్ముల వలె చిన్న చిన్న గొడవలు ఉంటే తమకుతాము సర్దుకుని పార్టీ కోసం పని చేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం గడ్డపై అవినీతి, అక్రమాలు చేసే ఎమ్మెల్యేను తరిమి కొట్టడానికి అందరి సహకారాలు తమకు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్, ఈ సి శేఖర్‌గౌడ్ (మామ), కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ మైపాల్, గౌని బాల్ రాజ్ గౌడ్ , చిలక మధుసూదన్ రెడ్డి, జడల రవీందర్ రెడ్డి, కొత్త ప్రవీణ్ గౌడ్, కప్పరి లక్ష్మయ్య, ఉదయపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, కమలాకర్ రెడ్డి, కర్నాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంఎన్ఆర్ యువసేన, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభారత్



నవతెలంగాణ-చేవెళ్ల

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభారత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని నియోజకవర్గం కాంగ్రెస్ కార్యాలయంలో రెండు రోజులుగా కాంగ్రెస్ బీఫామ్ తనకు రాదని పలు ఛానల్లో వచ్చిన సందర్భంగా బీఫామ్ అందుకుని విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. 25 రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, ఈర్లపల్లి సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ సేల్ మండల అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మండల మహిళ ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు సూర్య దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

మద్యం, డబ్బు పట్టు పడితే చర్యలు తప్పవు

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు రూరల్

అక్రమ మద్యం డబ్బు పట్టు పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అండి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి గౌతపూర్ చెక్‌పోస్ట్ వద్ద కర్నాటక నుండి వచ్చే వాహనాలను తనిఖీ చేశారు. యాలాల మండలంలోని సంగాయిపల్లి తండాలో దాడుల్లో అంబిబాయ్ వద్ద నుండి 2 నాటు సరాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేశారు. కార్యక్రమంలో. ఎక్సైజ్ సీఐ అనంతయ్య ఎస్ఐ రాములు, కానిస్టేబుల్ భీమయ్య, కాజా మియా, కృష్ణ పాల్గొన్నారు.



ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు



తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి, మల్కన్‌గిరి, రెడ్డిఘనపూర్ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే నారాయణ మహారాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమంటే కాంగ్రెస్ అని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు పింఛన్లు, పేద విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అన్నీ కాంగ్రెస్ హయాంలో నేరుగా అమలయ్యాయని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రభుత్వ శాఖల అధికారులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్



నవతెలంగాణ-కొడంగల్

పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బుధవారం సాయంత్రం 5:00 గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఫారం-12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ అంగ వైకల్యమున్న వికలాంగులు, అత్యవసర సేవలు అందించే ప్రభుత్వశాఖలైన వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, సమాచార పౌర సంబంధాలశాఖ, రైల్వే శాఖ, పోస్టల్‌శాఖ మొదలగు అత్యవసర శాఖలతో పాటు కోవిడ్ దీర్ఘకాలిక బాధితులు తమఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు ఫారం-12డీ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి

పరిగి రిటర్నింగ్ అధికారి విజయకుమారి



నవతెలంగాణ-పరిగి

పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మంగళవారం నుంచి బుధవారం సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఫారం-12డీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పరిగి రిటర్నింగ్ అధికారి విజయకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వమోవృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ అంగ వైకల్యమున్న వికలాంగులు, అత్యవసర సేవలు అందించే ప్రభుత్వ శాఖలైన వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్‌శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, రైల్వేశాఖ, పోస్టల్‌శాఖ మొదలగు అత్యవసర శాఖలతో పాటు కోవిడ్ దీర్ఘకాలిక బాధితులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫారం 12డీ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



తాండూరు : వృద్ధులు వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఫారం-12 డీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వయోవృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ అంగ వైకల్యమున్న వికలాంగులు, అలాగే అత్యవసర సేవలు అందించే ప్రభుత్వశాఖలైన వైద్యఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, సమాచార పౌర సంబంధాలశాఖ, రైల్వేశాఖ, పోస్టల్‌శాఖ మొదలగు అత్యవసరశాఖలతో పాటు కోవిడ్ దీర్ఘకాలిక బాధితులు తమఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు 8వ సాయంత్రం 5:00 గంటల లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫారం-12డీ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్ విజయం తథ్యం

యువ నాయకుడు ఉమాపతి రెడ్డి



నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం తథ్యమని ఆ పార్టీ యువ నాయకులు కోత్త ఉమాపతి రెడ్డి అన్నారు. మంగళవారం చౌడపూర్ మండల యువజన సంఘాల నాయకులు వెంకటేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ...ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిని నిరసిస్తూ తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ గెలుపునకు యువత కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటయ్య గౌడ్, వెంకట్, సేవ్య, యాదయ్య, సాయిలు, శ్రీను ,జంగయ్య పాల్గొన్నారు.